శాంతి నిలయం.. తెలంగాణ

- ఈ ఏడాది అవాంఛనీయ ఘటనల్లేవు
- 1% తగ్గిన రోడ్డు ప్రమాద మరణాలు
- 8.97 % మాత్రమే పెరిగిన నేరాలు
- 39% పెరిగిన జీవిత ఖైదు శిక్షల రేటు
- కొత్తగా 1,00,145 సీసీ కెమెరాలు
- సీఈఐఆర్‌లో దేశంలోనే నం.1
- మన పోలీసులకు దేశవ్యాప్త గుర్తింపు: డీజీపీ రవిగుప్తా

డీజీపీ కార్యాలయంలో 2023 క్రైమ్ వార్షిక నివేదికను విడుదల చేస్తున్న డీజీపీ రవిగుప్తా

హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): సమర్థ నాయకత్వం వల్ల ఈ ఏడాదంతా తెలంగాణ శాంతిభద్రతలతో పరిఢవిల్లింది. రాష్ట్రంలో ఎక్కడా, ఎలాంటి పెద్ద సంఘటన చోటుచేసుకోలేదు. చిన్నచిన్న ఘటనలు మినహా ఈ ఏడాది రాష్ట్రంలో అన్ని పండుగలు, అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని డీజీపీ రవిగుప్తా తెలిపారు. శుక్రవారం డీజీపీ కార్యాలయంలో 2023 క్రైమ్ వార్షిక నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2023లో లాఅండ్‌ఆర్డర్ సజావుగా నిర్వహించామని పేర్కొన్నారు. పోలీసుశాఖలో ఉమెన్ సేఫ్టీ వింగ్ తీసుకొచ్చిన షీటీమ్స్ సత్ఫలితాలు ఇస్తున్నదని తెలిపారు. ఈ ఏడాది బహిరంగ ప్రదేశాల్లో మహిళలను వేధించే క్రమంలో 10,766 ఫిర్యాదులు స్వీకరిస్తే.. వాటిల్లో 850 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని, 4,586 పెట్టీ కేసులు పెట్టామని వెల్లడించారు. మరో 14 జిల్లాలకు భరోసా కేంద్రాలు విస్తరించాయని వివరించారు. పని ప్రదేశంలో మహిళలో రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో మే నెలలో 'సాహస్'ను ప్రారంభించామని అన్నారు.

సీఈఐఆర్‌లో అగ్రస్థానం

కేంద్రప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ పోర్టల్ (సీఈఐఆర్)లో తెలంగాణ పోలీసులు అగ్రస్థానంలో నిలిచారని డీజీపీ కొనియాడారు. పోయిన మొబైళ్లను కనిపెట్టి, బాధితులకు అప్పగించడంలో 33.8 శాతం సక్సెస్ రేట్‌తో మన పోలీసులు మొదటి స్థానంలో ఉన్నారని వెల్లడించారు. ఈ విధానం ద్వారా 15 వేలకు పైగా ఫోన్లను బాధితులకు ఇప్పించామని తెలిపారు. తెలంగాణ ఫింగర్ ప్రింట్స్ బ్యూరోకు చెందిన సిబ్బంది ఆలిండియా బోర్డు ఎగ్జామ్స్‌లో టాప్ ర్యాంకులు సాధించారని వారిని అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు చోట్ల మాత్రమే మావోయిస్టుల ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. 587 మంది సివిల్, ఐటీఅండ్‌సీ ఎస్సైలకు శిక్షణ ఇప్పిస్తున్నామని, 15,750 కానిస్టేబుల్ అభ్యర్థుల తుది ఫలితాలు కోర్టు పరిధిలో ఉన్నాయని అన్నారు. మన పోలీసులు 1,414 అవార్డులు, ప్రశంసాపత్రాలు పొందారని, 2023లో 22 ఐపీఎంఎస్, 4 పీపీఎం, 22 పీఎం గ్యాలంటరీ అవార్డులు సాధించినట్టు వివరించారు. ఫోరెన్సిక్ విభాగంలో దేశంలోనే తెలంగాణ మొదటి ర్యాంకు సాధించటం ఆనందంగా ఉన్నదని చెప్పారు. భరోసా సపోర్ట్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ ఈ-చలాన్ సిస్టమ్ అమలులో రాష్ట్రానికి రెండు స్కోచ్ అవార్డులు లభించాయని పేర్కొన్నారు.



సీసీ కెమెరాల్లో తెలంగాణ నం.1

రాష్ట్రంలో ప్రస్తుతం 11,10,994 సీసీ కెమెరాలు అమర్చామని, ఈ ఏడాది కొత్తగా 1,00,145 కెమెరాలు ఏర్పాటు చేసినవేనని తెలిపారు. అలాగే సీసీటీఎన్ఎస్, ఐసీజేఎస్, టీఎస్‌కాప్ వంటి వాటితో నేరాలను ముందస్తుగానే గుర్తిస్తున్నామని వెల్లడించారు. పేపర్ కాస్ట్‌ను తగ్గించి పోలీసుశాఖలో ఈ-ఆఫీస్ అమలు చేస్తున్నామని అన్నారు. హెచ్ఆర్ఎంఎస్ యాప్ ద్వారా సకాలంలో ప్రమోషన్లు, రివ్యూలు, రివార్డులు ఇవ్వడానికి అవకాశం దొరికిందని వెల్లడించారు. ఎఫెక్టివ్ ఫ్లీట్ మేనేజ్‌మెంట్ ద్వారా రూ.314 కోట్ల ఇంధనాన్ని ఆదా చేశామని చెప్పారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్నట్టు డీజీపీ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరోకు ఏడీజీ ర్యాంకు అధికారిని నియమించామని వెల్లడించారు. గత ఆరు నెలల్లో టీఎస్‌న్యాబ్ ద్వారా 59 కేసుల్లో 182 మంది అరెస్టు చేశామని చెప్పారు. కార్యక్రమంలో ఏడీజీలు శివధర్‌రెడ్డి, శిఖాగోయల్, మహేశ్ భగవత్, సందీప్ శాండిల్య, విజయ్‌కుమార్, సంజయ్‌కుమార్‌జైన్, హైదరాబాద్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, రాచకొండ సీపీ సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యాంశాలు:

- 2022తో పోల్చితే 2023లో రాష్ట్రంలో రోడ్డు ప్రమాద మరణాలు ఒక శాతం తగ్గాయి. ఘోరమైన రోడ్డు ప్రమాదాలు 60 శాతం తగ్గాయి.
- డయల్ 100/112 ద్వారా ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్ సగటు 7 నిమిషాలకు చేరుకుంది.
- 2023లో మొత్తంగా 8.97 శాతం మాత్రమే నేరాలు పెరిగాయి. అందులోనూ సింహభాగం 17.59 శాతం సైబర్ క్రైమ్స్ ఉన్నాయి. నవంబర్ చివరి వరకు మొత్తం 1,38,312 కేసులు నమోదయ్యాయి.
- ఈ ఏడాది వివిధ సంఘటనల్లో రూ.151.78 కోట్లు ఆస్తినష్టం జరిగితే, అందులో రూ.80.81కోట్లు రికవరీ చేశారు.
- 2022లో 168 కేసుల్లో శిక్షలు పడితే.. 2023లో 232 కేసుల్లో శిక్ష ఖరారైంది.
- 141 మర్డర్ కేసుల్లో 206 మందికి జీవిత ఖైదు పడింది.
- 10 కేసుల్లో 13 మందికి జీవితఖైదు విధించారు. జీవిత ఖైదుల శాతం 39% పెరిగింది.

హైకోర్టు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

హైకోర్టును తరలించొద్దు

చార్మినార్, డిసెంబర్ 29: రాష్ట్ర హైకోర్టును హైదరాబాద్‌లోని మరో ప్రదేశానికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై శుక్రవారం పలువురు న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో పలువురు న్యాయవాదులు హైకోర్టు వద్ద ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కనీస మౌలిక సదుపాయాలు లేని హైదరాబాద్ శివారు ప్రాంతానికి హైకోర్టును తరలిస్తే తాము ఎలా ప్రాక్టీస్ చేయాలని ప్రశ్నించారు. అన్ని సౌకర్యాలున్న ప్రస్తుత ప్రాంతంలోనే హైకోర్టును కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

అధికారి సస్పెన్షన్‌పై నిర్ణయంలో జాప్యమెందుకు?

- రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసిన హైకోర్టు

హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): శాసనసభ ఎన్నికల సమయంలో ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా మంత్రితో కలిసి తిరుమల వెళ్లారన్న కారణంగా పర్యాటకశాఖ కార్పొరేషన్ ఎండీ బీ మనోహర్‌రావును ఎన్నికల సంఘం సస్పెండ్ చేయడంపై ప్రభుత్వం ఇప్పటివరకు నిర్ణయం తీసుకోకపోవడాన్ని హైకోర్టు తప్పు పట్టింది. ఎన్నికలు పూర్తయినా ఓ అధికారి సస్పెన్షన్‌పై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం సరికాదని అభిప్రాయపడింది. సస్పెన్షన్ వేటు ఎత్తివేయడమో లేక శాఖాపరమైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడమో చేయకుండా కాలయాపన చేయడం సబబు కాదని తెలిపింది. ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని గతంలో ఆదేశించినప్పటికీ ఎందుకు తగిన చర్యలు తీసుకోలేదని ప్రభుత్వాన్ని నిలదీసింది. ఇప్పటికే విచారణను రెండుసార్లు వాయిదా వేశామని గుర్తుచేసింది. డీజీపీ విషయంలో సస్పెన్షన్ ఎత్తివేసిన ప్రభుత్వం ఈ అధికారి విషయంలో ఎందుకు స్పందించడం లేదో తెలుపాలని కోరింది. తదుపరి విచారణలోగా దీనిపై నిర్ణయం తీసుకోని పక్షంలో బాధ్యులైన పర్యాటకశాఖ ముఖ్యకార్యదర్శి కోర్టు ధిక్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. తదుపరి విచారణను జనవరి 8వ తేదీకి వాయిదా వేసింది.

దళారీ వ్యవస్థ లేకుండా చేస్తా

- అధికారుల ప్రమేయం ఉంటే చర్యలు తప్పవు
- పాస్‌పోర్టుల జారీలో మనది దేశంలోనే ఐదో స్థానం
- హైదరాబాద్ రీజినల్ పాస్‌పోర్టు అధికారి స్నేహజ

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 29(నమస్తే తెలంగాణ): పాస్‌పోర్టు జారీ ప్రక్రియలో దళారీ జోక్యాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా మార్పులు తేనున్నట్టు హైదరాబాద్ రీజినల్ పాస్‌పోర్ట్ అధికారి స్నేహజ తెలిపారు. ఈ ఏడాది పాస్‌పోర్ట్ సేవలపై ఆమె సికింద్రాబాద్‌లోని ఆర్పీవో కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. పాస్‌పోర్ట్ జారీ వ్యవహారంపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని, ఒక్క డిసెంబర్‌లోనే పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అధికారుల పాత్ర ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాస్‌పోర్టుల జారీలో తెలంగాణ దేశంలోనే ఐదో స్థానంలో ఉందన్నారు. ఈ ఏడాది 7,85,485 పాస్‌పోర్టులు జారీ చేశామని తెలిపారు. జనన ధ్రువీకరణ కోసం ఆధార్ కార్డును పరిగణనలోకి తీసుకోవడం లేదని చెప్పారు. దానికి బదులుగా ఎస్సెస్సీ మెమో, పాన్‌కార్డు, ఓటర్ కార్డు ఇతర గుర్తింపు కార్డులను జతచేయాలని స్పష్టంచేశారు.

ఇంటర్ పరీక్ష ఫీజు గడువు జనవరి 3

హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్-2024 పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఆలస్య రుసుముతో కూడిన ఫీజు చెల్లించేందుకు గడువును ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. డిసెంబర్ 30తో ముగియనున్న ఈ గడువును జనవరి 3వ తేదీకి పెంచినట్టు ఇంటర్మీడియట్ బోర్డు తెలిపింది. జనవరి 3లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని సూచించింది. ఈ మేరకు బోర్డు కార్యదర్శి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు 10,59,233 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. ఇప్పటివరకు మొత్తం 9,77,040 మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించినట్టు బోర్డు వెల్లడించింది.

ఖమ్మం-వరంగల్-నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కసరత్తు

- రాష్ట్ర ఎన్నికల సంఘానికి కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల లేఖ
- జూన్ 8లోపు నిర్వహించాలని సూచన
- పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్థానం భర్తీకి కసరత్తు

హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): ఖమ్మం-వరంగల్-నల్లగొండ నియోజక వర్గ పట్టభద్రుల స్థానానికి జూన్ 8వ తేదీలోపు ఉప ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు శుక్రవారం లేఖ రాశారు. ఈ స్థానం నుంచి ఎమ్మెల్సీగా ఉన్న బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇటీవల జనగామ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా గెలవడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది నవంబర్ 1వ తేదీని అర్హత తేదీగా ప్రకటిస్తూ.. గ్రాడ్యుయేట్ల కొత్త ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని సూచించింది. నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తయి మూడేండ్లు నిండిన వారు ఓటు వేసేందుకు అర్హులుగా పేర్కొన్నది. ఉప ఎన్నికకు సంబంధించి శనివారం పబ్లిక్ నోటీస్ ఇవ్వాలని, జనవరి 15న పత్రికల్లో ఒకసారి, 25న మరోసారి ఎన్నికల నిబంధనలపై పత్రిక ప్రకటన ఇవ్వాలని తెలిపింది. ఫిబ్రవరి 6న ఫామ్-18 దరఖాస్తులు స్వీకరించేందుకు చివరి తేదీగా ప్రకటించింది. ఫిబ్రవరి 21న తాత్కాలిక ఎన్నికల ముసాయిదాను తయారు చేసుకోవాలని, 24 నుంచి మార్చి 14వ అభ్యంతరాలను స్వీకరించటం, ఏప్రిల్ 4 నాటికి సవరణలో కూడిన తుది ఎన్నికల ముసాయిదాను ప్రచురించాలని వెల్లడించింది.

జనవరి 5న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ | పిసి స్క్వేర్ - ఉప్పల్ | సినీప్లానెట్ - కొంపల్లి | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | PVR గలేరియా - పంజాగుట్ట | PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి | PVR పీవీఆర్ - మూసారంబాగ్ | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
ఐనాక్స్ - బంజారాహిల్స్ | CCPL - మల్కాజ్‌గిరి | డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్
KY FILMS THRO PRK FILMS - 9154578901

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడిగా విరాహత్ అలీ

హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయుడు ఖాజా విరాహత్ అలీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇప్పటికే రెండుసార్లు పనిచేసిన విరాహత్.. తాజాగా జరిగిన సంఘ ఎన్నికల్లో ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా గెలుపొందారు. రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్లు వేయడానికి డిసెంబర్ 29తో గడవు ముగియగా.. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఒకే ఒక్క నామినేషన్ అందింది. దీంతో రిటర్నింగ్ అధికారి రవీంద్ర శేషు, సహాయ ఎన్నికల అధికారి మల్లయ్య.. విరాహత్ అలీ ఏకగ్రీవంగా గెలుపొందినట్టుగా ప్రకటించారు. నామినేషన్ల దాఖలు కార్యక్రమానికి ఐజేయూ జాతీయ అధ్యక్షుడు కే శ్రీనివాస్‌రెడ్డి, ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు, ఏపీ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారుడు దేవులపల్లి అమర్, ఐజేయూ జాతీయ కార్యదర్శి వై నరేందర్‌రెడ్డి, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యుడు ఎంఏ మాజిద్ తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఆరోగ్యభద్రత, ఇండ్ల స్థలాల సాధనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని విరాహత్ అలీ పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

లోకేశ్‌కు రెడ్‌బుక్‌తో సీఐడీ ఉచ్చు!

హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): టీడీపీ నేత నారా లోకేశ్ రెడ్‌బుక్ అంశంపై ఏపీ సీఐడీ పోలీసులు తాజాగా లోకేశ్‌కు నోటీసులు జారీచేశారు. రెడ్‌బుక్ పేరుతో అధికారులను బెదిరిస్తున్నారంటూ సీఐడీ అధికారులు ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. లోకేశ్‌కు నోటీసులు ఇవ్వడానికి అధికారులు గురువారం ఆయన ఇంటికి వెళ్లగా తీసుకోవడానికి నిరాకరించడంతో కోర్టు సూచనల మేరకు శుక్రవారం ఆయనకు వాట్సాప్‌లో పంపించారు. నోటీసులు అందుకున్నట్లు లోకేశ్ ధ్రువీకరించారు. లోకేశ్ అరెస్టుకు అనుమతి ఇవ్వాలన్న సీఐడీ పిటిషన్‌పై విచారణను ఏసీబీ కోర్టు జనవరి 9వ తేదీకి వాయిదా వేసిన విషయం తెలిసిందే. గతంలో 41ఏ నోటీసు కింద సీఐడీ విచారణకు హాజరైన సందర్భంగా విధించిన ఆంక్షలను ఉల్లంఘించడం, కీలక సాక్షులుగా ఉన్న అధికారులు, న్యాయస్థానంలో వాంగ్మూలాలు ఇచ్చిన అధికారుల పేర్లను రెడ్‌బుక్‌లో రాశారని, వారి సంగతి తేలుస్తానని లోకేశ్ పేర్కొనడాన్ని సీఐడీ అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad 500001
DEMAND NOTICE
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.
RC/597/2019 19-12-2023
Canara Bank (e-Syndicate Bank)
Versus
Mk Laser Digital Colour Lab & Others
To
(CD 1) M/s Mk Laser Digital Colour Lab, Rep by its Partners, Plot No.215, Badha Nagar, Uppal Depot, Ranga Reddy District, Telangana-500 092.
(CD 2) Sri Sama Ravinder Reddy, S/o Sri Narsi Reddy, R/o 1-6-613, Babu Complex, Chaitanyapuri Colony, Saroornagar, Ranga Reddy District-500 905.
(CD 3) Sri Gundla Bikshapathi, S/o G. Naraiah, R/o Flat No.401, Sri Sai Apartments, Shanker Nagar,Peerzadiguda, Ranga Reddy District-500 039.
(CD 4) Sri Kancharla Ranga Goud, S/o K. Chinna Ramaiah, R/o 3-6, Kamala Nehru Nagar Colony, Jillelaguda, Saroornagar, Karmanghat, Ranga Reddy District-500 079.
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/355/2019 an amount of Rs 1161565.10 (Rupees Eleven Lakhs Sixty One Thousands Five Hundred Sixty Five And Paise Ten Only) along with pendentelite and future interest @ 12 % Simple Interest Yearly w.e.f. 30.08.2019 till realization and costs of Rs 0 (Only) has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 20/02/2024 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the certificate/ execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date 19/12/2023
Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

No. Y/C.e-Auction/HYB/14/2023-24 తేది: 26-12-2023
హైదరాబాద్ డివిజన్‌లో కమర్షియల్ కాంట్రాక్ట్‌ల కొరకు ఇ-వేలం కొరకు ప్రకటన

కమర్షియల్ ఎర్నింగ్ కాంట్రాక్ట్‌లు & NFR కాంట్రాక్ట్‌ల కొరకు హైదరాబాద్ డివిజన్ ఇ-వేలం అమలు చేసింది. తదనుగుణంగా, దిగువ కేటగిరీల కొరకు HYB డివిజన్ ఇ-వేలం ప్రాసెస్ చేసింది.

క్ర. సం.	కేటగిరీ	కేటలాగ్ నం.	వివరాలు	వేలం తేది	వేలం ప్రారంభ సమయం	వేలం ముగింపు సమయం
1	పార్సిల్	HYB-SLR-పార్సిల్	ట్రెయిన్ నం. 1.17652 (F-2) 2.16353 (F-1, F-2 & R-1) 3.17064 (F-1& F-2) 4.22715 (F-1) 5.12785 (F-1) 6.17028 (F-1 & F-2) 7.12786 (F-2)	08.01.24	10.00	12.10

సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

No. Y/C.e-Auction/HYB/2023-24 తేది: 29-12-2023
హైదరాబాద్ డివిజన్‌లో కమర్షియల్ కాంట్రాక్ట్‌ల కొరకు ఇ-వేలం కొరకు ప్రకటన

కమర్షియల్ ఎర్నింగ్ కాంట్రాక్ట్‌లు & NFR కాంట్రాక్ట్‌ల కొరకు హైదరాబాద్ డివిజన్ ఇ-వేలం అమలు చేసింది. తదనుగుణంగా, దిగువ కేటగిరీల కొరకు HYB డివిజన్ ఇ-వేలం ప్రాసెస్ చేసింది.

క్ర. సం.	కేటగిరీ	కేటలాగ్ నం.	వివరాలు	వేలం తేది	వేలం ప్రారంభ సమయం	వేలం ముగింపు సమయం
1	సకల విధ స్టాటిక్ సర్వీసులు	MSS-HYB-KCG-MsChr-27-23-1 (సకల విధ స్టాటిక్ సర్వీసులు)	కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద మసాజ్ చైర్లు	06.01.24	11.30	12.00
2		MSS-HYB-KCG-SlPod-25-23-1 (సకల విధ స్టాటిక్ సర్వీసులు)	కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద స్లీపింగ్ పాడ్స్	12.01.24	12.00	12.30

A1921 సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

అధికారులకే ప్రభుత్వ క్వార్టర్లు

- భార్య, పిల్లలకు కేటాయించరు
- ఆర్మీ అధికారి భార్యకు హైకోర్టు స్పష్టీకరణ

హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ క్వార్టర్లను పొందే హక్కు అధికారులకే తప్ప వారి భార్యలకు, పిల్లలకు ఉండదని హైకోర్టు స్పష్టం చేసింది. విభేదాల వల్ల భర్తకు దూరంగా ఉంటున్న తనకు క్వార్టర్ కేటాయింపును కొనసాగించాలన్న ఆర్మీ అధికారి సమీర్‌శర్మ భార్య ఈషా శర్మ విన్నపాన్ని తోసిపుచ్చింది. ఈ నెల 31లోగా క్వార్టర్ ఖాళీ చేయాలని గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఆమె దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టివేసింది. జనవరి 15లోగా క్వార్టర్ ఖాళీ చేస్తామంటూ పిటిషనర్ రాతపూర్వక హామీ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. లేనిపక్షంలో ఆ క్వార్టర్ నుంచి ఆమెను ఖాళీ చేయించేలా ఆర్మీ అధికారులకు వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

పారా మెడికల్ మొదటి విడత కౌన్సెలింగ్ పూర్తి

వరంగల్ చౌరస్తా, డిసెంబర్ 29: కాకతీయ మెడికల్ కళాశాల పారా మెడికల్ కోర్సుల భర్తీకి రెండు రోజులపాటు నిర్వహించిన కౌన్సెలింగ్ శుక్రవారం ముగిసింది. 2023-24 పారా మెడికల్ విభాగంలో 266 సీట్లకు గురువారం నాడు డిప్లొమా ఇన్ కార్డియాలజీ, డిప్లొమా ఇన్ డయాలసిస్, డీఏఎన్ఎస్, డీఎంఎస్‌టీ, డీఓఏ, డీఈపీటీ కోర్సులకు, శుక్రవారం డీఎంసీటీ, డీఆర్ఈఎస్‌టీ, డీఈసీజీ, డీఆర్‌జీఏ, డీఎంఐటీ, డీడీఆర్ఏ కోర్సులకు తొలి విడత కౌన్సెలింగ్ నిర్వహించారు. 176 మంది విద్యార్థులకు వివిధ విభాగాల్లో అడ్మిషన్ కల్పించినట్టు కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్ తెలిపారు. మిగిలిన 90 సీట్ల భర్తీకి రెండో విడత కౌన్సెలింగ్ తేదీలను త్వరలో ఖరారు చేస్తామన్నారు.

సంక్రాంతిలోపే బీజేపీ ఎంపీ అభ్యర్థుల ప్రకటన

- అసెంబ్లీ ఎన్నికల అనుభవంతో అప్రమత్తమైన బీజేపీ నేతలు
- మూడు నెలల ముందుగానే టికెట్లు

హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికలకు దాదాపు మూడు నెలల ముందుగానే అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ నిర్ణయించింది. సంక్రాంతిలోపే రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాల్లో కనీసం సగం సీట్లకు అభ్యర్థులను ప్రకటించాలని భావిస్తున్నది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు దొరక్కచివరి నిమిషం వరకు పేర్లు ప్రకటించుకుంటూ పోయారు. ఫలితంగా రికార్డు స్థాయి సీట్లలో డిపాజిట్లు కోల్పోయింది. ఈ అనుభవంతో లోక్‌సభ ఎన్నికలకు సంక్రాంతి నాటికే అభ్యర్థులను ప్రకటించాలని గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సు, అమిత్ షాతో జరిగిన రహస్య సమావేశంలో చర్చకు వచ్చినట్టు తెలిసింది. సోయం బాపూరావు, అర్వింద్, బండి, కిషన్‌రెడ్డికి టికెట్ ఖాయమని చెప్తున్నారు. సోయం కాంగ్రెస్‌కు వెళ్లిపోతారనే వార్తల నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్‌కు ఇవ్వొచ్చని వినిపిస్తున్నది. కరీంనగర్ టికెట్ తనకు ఇవ్వాలని ఈటల రాజేందర్ అడుగుతున్నట్టు సమాచారం. మహబూబ్‌నగర్ కోసం జితేందర్‌రెడ్డి, డీకే అరుణ గట్టిగా ప్రయత్నిస్తున్నారట. ఈసారి బీసీకి టికెట్ ఇవ్వాలని తల్లోజు ఆచారి డిమాండ్ చేస్తున్నట్టు తెలిసింది. చేవెళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, భువనగిరి నుంచి బూర నర్సయ్యగౌడ్, ఖమ్మం నుంచి పొంగులేటి సుధాకర్‌రెడ్డి, వరంగల్ నుంచి చాడ సురేశ్‌రెడ్డి, కాశీప్రసాద్ పేర్లు వినిపిస్తున్నాయి. జహీరాబాద్ నుంచి పోటీ చేయాలని చికోటి ప్రవీణ్, అలె భాస్కర్ ప్రయత్నిస్తుండగా, తాజాగా వ్యాపారవేత్త ఏలేటి సురేశ్‌రెడ్డి పేరు తెరమీదికి వచ్చింది. మల్కాజిగిరి కోసం మురళీధర్‌రావు, రాంచందర్‌రావు, సామ రంగారెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి.

'బండి'కి చెప్పనేలేదట!

- ఈటల రాజేందర్‌తో ఉమ్మడి ప్రెస్‌మీట్‌పై కొరవడిన సమాచారం
- కావాలనే అవమానించారంటున్న బండి సంజయ్ వర్గీయులు

హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): బీజేపీ నేత బండి సంజయ్‌కు, రాష్ట్ర నాయకత్వానికి మధ్య దూరం పెరుగుతున్నదా? బండిని కావాలనే అవమానిస్తున్నారా? ఈ ప్రశ్నలకు ఆయన వర్గీయులు అవుననే అంటున్నారు. బండి సంజయ్, ఈటల రాజేందర్ కలిసి మీడియా సమావేశం నిర్వహిస్తారని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి మీడియాకు సమాచారం వచ్చింది. తీరా ఈటల మాత్రమే హాజరై బండి దూరం కావడం ఈ ఊహాగానాలకు తావిస్తున్నది. నేతలిద్దరూ కలిసి నిర్వహించాల్సిన ప్రెస్‌మీట్‌కు ఈటల మాత్రమే హాజరు కావడంతో బండి కావాలనే దూరమయ్యారని కొందరు నేతలు ఆరోపించారు. ఈ విషయాన్ని ఆయన వద్ద ప్రస్తావిస్తే ప్రెస్‌మీట్ సమాచారమే తనకు లేదని ఆయన చెప్పినట్టు తెలిసింది. మరోవైపు, సమన్వయ లోపంతోనే సమాచారం అందించలేకపోయామని చెప్తూ రాష్ట్రనాయకత్వం క్షమాపణలు కోరినట్టు సమాచారం. ఇది తెలిసి బండి వర్గీయులు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. బండిని బద్నాం చేసేందుకు ఉద్దేశపూర్వకంగానే సమావేశానికి దూరంపెట్టినట్టు చెబుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావాలనే సమాచారం ఇవ్వకుండా అపై అమిత్ షా చెప్పినా వినలేదంటూ బండిపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల
RE-RELEASING IN THEATRES
DEC - 30TH

SPECIAL MORNING SHOWS
సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.45AM
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సంధ్య 35-ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.30AM
సుదర్శన్ 35-ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00AM
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 7.00AM
మల్లికార్జున - కూకట్‌పల్లి 7.15AM
భ్రమరాంబ - కూకట్‌పల్లి 7.30AM
రాజధాని ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
లక్ష్మీకళ - మూసాపేట్ 7.05AM
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
మహాలక్ష్మీ - కొత్తపేట్ 8.00AM
దేవి 70-ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,11.00,2.30
శాంతి 70 - నారాయణగూడ 7.30AM
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్
శ్రీరాములు - మూసాపేట్ 7.35AM
విజేత - బోరబండ 7.45AM
భుజంగ - జీడిమెట్ల 7.30AM
సుష్మ - వనస్థలిపురం 7.30AM
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 7.30AM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి | PVR గలేరియా - పంజాగుట్ట | PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ | PVR పీవీఆర్ - మూసారంబాగ్ | PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి | PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | మంజీర మాల్ - కూకట్‌పల్లి | CCPL - మల్కాజ్‌గిరి | డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్
మంత్రామాల్ - అత్తాపూర్ | సుధ - శాలిబండ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఎం.పి.మాల్ - కాచిగూడ | సత్యనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ | అశోక ఎ/సి - వై.జంక్షన్ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | మీరజ్ సినిమాస్ - ఐడీపీఎల్ | మీరజ్ సినిమాస్ - చందానగర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | లక్ష్మీనరసింహ - మియాపూర్ | ఏఎంఆర్ - మౌలాలి | ప్లాటినమ్ - అమీర్‌పేట్ | ఎంక్యూబ్ - అత్తాపూర్
పిసి స్క్వేర్ - ఉప్పల్ | ఎం.జె.ఆర్ - నారపల్లి | జీపీఆర్ - కూకట్‌పల్లి | ఏషియన్‌రాధిక - కాప్రా | సినీప్లానెట్ - కొంపల్లి | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ | టివోలి - సికింద్రాబాద్ | ఎఎంబి సినిమాస్ - గచ్చిబౌలి | ఎఎఎ సినిమాస్ - అమీర్‌పేట్ | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | షా కాంప్లెక్స్ - చింతల్ | ప్లాటినమ్ - గచ్చిబౌలి | జెపి ఎ/సి - చందానగర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
జెమిని ఎ/సి - వరంగల్, సూర్యకళామందిర్ ఎ/సి - మహబూబాబాద్, మమత ఎ/సి - కరీంనగర్, వెంకటేశ్వర - మిర్యాలగూడ, కృష్ణ కళామందిర్ ఎ/సి - జనగాం, నేషనల్ ఎ/సి - కల్వకుర్తి, వెంకటేశ్వర ఎ/సి - తొర్రూర్, వెంకటేశ్వర ఎ/సి - మహబూబ్‌నగర్, పివిఎన్ ఎ/సి - నల్గొండ
SRIMATHA CREATIONS RELEASE 7013423349